


*The dignitaries releasing a souvenir marking the International Advance Computing Conference at SRKR Engineering College in Bhimavaram on Saturday*

# 'Research should help society and country'

Dr KR Murali Mohan, Head Scientist, Department of Science and Technology, says research should not only be viewed from the perspective of career development of an individual but should help the society and the country as well



*Dr KR Murali Mohan, Head Scientist, Department of Science and Technology, speaking at the conference*




*Dr Andrew Rucensky, senior professor at New Hampshire University, US, and his wife being felicitated by the dignitaries*

**Our Bureau**

**Bhimavaram:** Research studies should provide concrete solutions to various problems plaguing the society, said Dr KR Murali Mohan, Head Scientist, Department of Science and Technology (DST). He said that research should not only be viewed from the perspective of career development of an individual but should help the society and the country as well.

He inaugurated the two-day International Advance Computing Conference under the aegis of Institute of Electrical and Electronics Engineers (IEEE) and SRKR Engineering College here on Saturday. Dr Deepak Garg, Chairperson of IEEE Computer Chapter presided over the inaugural meeting.

Addressing the inaugural session, Murali Mohan delivered keynote address. He said the solutions should open up avenues for solving the issues and challenges faced by the country so as to bring qualitative and quantitative changes in tune with the present-day needs and expectations. The cue taken from the articles could form basis for further research on specific subjects, he added.

He said the Centre is funding many research projects as it would ultimately help the society on various aspects. He appreciated the Centre's initiatives like Make in India and Digital India.

Murali Mohan said the DST is funding 25 research projects in 15 divisions. He said the Centre is counting on Big Data for the growth of biotech in the country. He said the DST will introduce six-month apprenticeship for engineering students, pushing tie-up between industries and engineering colleges. He said the DST will also provide assistance to the students, who take up apprenticeship in industries.

Dr Andrew Rucensky, senior professor at New Hampshire University, US, called for joint researches of Indo-American students on various global problems. He also suggested that regular interactions between Indian and American research scholars would help in enhancing the quality of research through Indo-US Collaboration for Engineering Education (IUCEE). The IEEE Computer Society, India, Chairman Dr Deepak Gar said these kind of seminars will enhance the knowledge of research scholars, as they provide them a platform to interact with renowned scientists. Ramesh Pathuri, Microsoft, Mumbai, said the Microsoft held deliberations with the State government on the issues like school dropouts, education system and medical facilities in rural areas.

College President Sagi Prasada Raju, Principal G Pardhasarathi Varma, IEEE international conference convenor M Sivaramabhadri Raju, Computer Science, HoD, GV Padmaraju also spoke on the occasion. Earlier, the dignitaries released a souvenir marking the International Advance Computing Conference and felicitated Dr Andrew Rucenski and his wife. Delegates from China, Germany and Netherlands also attended the conference.

Sun, 28 February 2016
epaper.thehansindia.com/c/8834097

# 'Revamp engineering curricula to suit industry needs'

OUR BUREAU

**Bhimavaram:** Participants at 6th Advanced Computing Conference observed that there was a need to lay emphasis on research as part of engineering education besides updating syllabus in tune with the industrial needs.

The two-day conference organised by the Institute of Electrical and Electronics Engineers (IEEE) concluded at SRKR Engineering College here on Sunday. Academicians from Bangladesh, Yemen, Egypt, Australia, US, Canada, and Netherlands participated in the conference. IEEE Computer Chapter India, Chairman Dr Deepak Garg presided over the conference. The participants lamented only five per cent of research carried out by the researchers is being utilised during industrial production. They pointed out the need to carry out research jointly by various countries to spur industrial growth.



*SRKR Engineering College management felicitating IEEE Computer Chapter India, Chairman Dr Deepak Garg in Bhimavaram on Sunday*

College Principal Dr G Pardhasaradhi Varma, international seminar convenor Dr M Sivaramabhadri Raju, Computer Science HoD GV Padmaraju expressed happiness over the conduct of the conference.

Mon, 29 February 2016
epaper.thehansindia.com/c/8847084

# 6th Advance Computing Conference Concludes

**Eluru:** The two-day International Electrical and Electronics (IEEE) 6th Advance Computing Conference has concluded on Sunday at SRKR Engineering College, Bhimavaram, on Sunday. Participants of the Conference opined that it is necessary to give high priority to academic researches by implementing changes in Engineering Syllabus according to industrial needs. Senior professors from various states in India and other nations such as Bangladesh, Yemen, Egypt, Australia, US, Canada and Netherlands participated in the Conference. The I-EEE Compuer Chapter India Chairman Dr. Deepak Garg presided over the concluding meeting of the Conference. College Principal Dr. G Pardhasaradhi Varma, International Seminar Convenor Dr. M Sivaramabhadri Raju and Computer Science Engineering Head of the Department G V Padmaraju were present on the occasion.

THE NEW INDIAN EXPRESS Mon, 29
epaper.

# విద్యార్థులు పరిశోధనలు పెంచాలి

## ఎస్ఆర్‌కెఆర్‌లో ఇంటర్నేషనల్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ కాన్ఫరెన్స్‌లో శాస్త్రవేత్త మురళీమోహన్




ఐఇఇఇ 6వ అంతర్జాతీయ అడ్వాన్స్ కంప్యూటింగ్ సావనీర్‌ను విడుదల చేస్తున్న శాస్త్రవేత్తలు, ఎస్ఆర్‌కేఆర్ యాజమాన్యం

**భీమవరం ఎడ్యుకేషన్ :** విద్యార్థులు పరిశోధనలు జరిపి వాటి ఫలితాలు సమాజానికి అందించాలని కేంద్ర, ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ(డీఎస్‌టీ) హెడ్ సైంటిస్ట్ డాక్టర్ మురళీమోహన్ అన్నారు. భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నేషనన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్(ఐఇఇఇ) ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు జరిగే ఇంటర్నేషనల్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ కాన్ఫరెన్స్‌ను ఆయన శనివారం ప్రారంభించి మాట్లాడారు. సైన్స్ అండ్ టెక్నాలజీని ఉపయోగించి పరిశోధనలు చేయాలన్నారు. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా సాధించాలంటే మరిన్ని పరిశోధనలు జరగాలన్నారు. సాంకేతిక విద్యాసంస్థలు పరిశ్రమలకు వెళ్ళి అక్కడ ఉన్న సమస్యను పరిశీలించి దానిని పరిష్కరించేందుకు చేసే పరిశోధనలకు డీఎస్‌టీ నిధులిస్తుందన్నారు.డీఎస్‌టీ 15 డివిజన్లలో 25 జాతీయ స్థాయి అంశాలపై జరిగే పరిశోధనలకు నిధులందిస్తుందన్నారు.అమెరికాకు చెందిన సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ అండరిజ్ రుసిన్‌స్కి మాట్లాడుతూ ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలపై ఇండో అమెరికా కలిసి పరిశోధనలు చేయాలన్నారు.ఐఈఈఈ కంప్యూటర్ ఛాప్టర్ ఇండియా ఛైర్మన్ డాక్టర్ దీపక్ గార్గ్ మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న సమస్యలపై శాస్త్రవేత్తలంతా దృష్టిసారించాలన్నారు.మైక్రోసాఫ్ట్‌కు చెందిన రమేష్ పాతూరి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో విద్య వైద్య సదుపాయాలపై ఇటీవల మైక్రోసాఫ్ట్ రాష్ట్రప్రభుత్వంతో చర్చలు జరిపిందన్నారు.యామెన్(అసిసైంట్ ప్రొపెషర్ ఈజిప్టు) మాట్లాడుతూ కంప్యూటర్‌పై విద్యార్థులకు పూర్తిగా అవగాహన కల్పించాలి అప్పుడే వారు కొత్త టెక్నాలజీని కనిపెట్టగలరన్నారు.మహ్మద్ ఆలీ (ముద్దిన్ యూనివర్శిటి యమన్‌దేశం) మాట్లాడుతూ కంప్యూటర్లలో వైరెస్ రావడం అన్నది చిన్న విషయం దానిని కొన్ని నిమిషాల్లో తీసివేయవచ్చునన్నారు.దీనిలో భాగంగా ప్రొఫెసర్ డాక్టర్ అండరిజ్ రుసిన్‌స్కి దంపతులను సత్కరించారు.కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు సాగి ప్రసాదరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, ఐఇఇఇ అంతర్జాతీయ సదస్సు కన్వీనర్ ఎం.శివరామభద్రిరాజు తదితరులు పాల్గొన్నారు.

# వనరులు సద్వినియోగం చేసుకోవాలి




అండరిజ్‌రుసిన్‌స్కిన్ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

**ఆంధ్రభూమి బ్యూరో**

భీమవరం, ఫిబ్రవరి 27: భారతదేశంలో అపారంగ వనరులున్నాయని, పరిశోధనలు జరిపి వాటి ఫలితాలు సమాజానికి అందించాలని కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ (డిఎస్‌టి) హెడ్ సైంటిస్టు డాక్టర్ కెఆర్ మురళీమోహన్ అన్నారు. భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నేషనల్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో రెండు రోజులు జరిగే ఇంటర్నేషనల్ అడ్వాన్స్ కంప్యూటింగ్ సదస్సును శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఐత్రిపుల్ఇ కంప్యూటర్ చాప్టర్ చైర్ పర్సన్ డాక్టర్ దీపక్‌గార్గ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ సైన్స్, టెక్నాలజీని ఉపయోగించి పరిశోధనలు చేయటమే కాకుండా దేశ ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని కోరారు. అమెరికా దేశానికి చెందిన హేమస్పెయిర్ యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ అండరిజ్ రిసిన్‌స్కి మాట్లాడుతూ ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలపై ఇండో-అమెరికా కలిసి పరిశోధనలు చేయాలన్నారు. కంప్యూటర్ చాప్టర్ ఇండియా చైర్మన్ డాక్టర్ దీపక్‌గార్గ్ మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న సమస్యలు ఒకే చోట శాస్త్రవేత్తలంతా కలిసి చర్చించుకోవడానికి అంతర్జాతీయ సదస్సు దోహదపడుతుందన్నారు. మైక్రోసాఫ్ట్‌కు చెందిన రమేష్ పాతూరి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో విద్య, వైద్య సదుపాయాలు వంటి వాటిపై మైక్రోసాఫ్ట్ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపారన్నారు. కళాశాల అధ్యక్షులు సాగి ప్రసాదరాజు, ప్రిన్సిపాల్ పార్థసారథి వర్మ, సదస్సు కన్వీనర్ శివరామభద్రిరాజు, వి పద్మరాజు మాట్లాడారు. ఈ సందర్భంగా అండరిజ్ రిసిన్‌స్కి దంపతులను సత్కరించారు.

# ఎస్ఆర్కెఆర్‌లో ఐఇఇఇ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్







**భీమవరం, కె.ఎన్.ఎన్**

భారతదేశంలో అపారంగా వనరులు ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం వద్ద నిధులు ఉన్నాయని, పరిశోధనలు జరిపి వాటి ఫలితాలు సమాజానికి అందించాలని కేంద్ర, ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ (డిఎస్‌టి) హెడ్ సైంటిస్ట్ డా కెఆర్ మురళీమోహన్ అన్నారు. భీమవరం ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నేషనల్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ (ఐఇఇఇ) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే ఇంటర్నేషనల్ అడ్వాన్స్ కంప్యూటింగ్ కాన్ఫరెన్స్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి ఐఇఇఇ కంప్యూటర్ ఛాప్టర్ ఛైర్‌పర్సన్ డా దీపక్‌గార్గ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా మురళీమోహన్ మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీని ఉపయోగించి పరిశోధనలు చేయడమే కాకుండా దేశ ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని ఆయన కోరారు. మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా సాధించాలంటే మరిన్ని పరిశోధనలు జరగాలన్నారు. సాంకేతిక విద్యా సంస్థలనుద్దేశించి మాట్లాడుతూ పరిశ్రమలకు వెళ్ళి అక్కడ ఉన్న సమస్యను పరిశీలించి దానిని పరిష్కరించేందుకు చేసే పరిశోధనలకు డిఎస్‌టి నిధులు అందిస్తుందన్నారు. డిఎస్‌టి 15 డివిజన్స్‌లో 25 జాతీయస్థాయి అంశాలపై జరిగే పరిశోధనలకు నిధులు అందిస్తుందన్నారు. ప్రతి సమస్యకు వివిధ శాస్త్రముల కలయికతో జరిపే పరిశోధనలతోనే పరిష్కారం దొరుకుతుందన్నారు. భవిష్యత్‌లో డాక్టర్స్ కూడా పూర్తిగా కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటేనే వ్యాధులు నిర్ధారణకు త్వరితగతిన ఆస్కారం ఉంటుందన్నారు. రానున్న కాలంలో మల్టీడిసిప్లయినరీ పరిశోధనలు అవసరం ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. అమెరికాకు చెందిన ప్రముఖ మేధావి హేమస్ఫైయిర్ యూనివర్శిటీ సీనియర్ ప్రొఫెసర్ డా అండరిజ్ రుసిన్‌స్కి మాట్లాడుతూ ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలపై ఇండో అమెరికా కలిసి పరిశోధనలు చేయాలన్నారు. ప్రధానంగా ఇండో అమెరికన్ (ఐయుసిఇఇ) ద్వారా అక్కడ ప్రొఫెసర్స్ ఇక్కడకు ఇక్కడి వారు అక్కడకు వెళ్ళాల్సిన ఆవశ్యకత ఉందని నొక్కి చెప్పారు. కంప్యూటర్ రంగం సామాన్యుడికి చేరువైన వాటి ఫలితాలు అందుతున్నవా, లేదా అని పరిశీలన జరపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఐఇఇఇ కంప్యూటర్ ఛాప్టర్ ఇండియా ఛైర్మన్ డా దీపక్‌గార్గ్ మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న సమస్యలు ఒక్కచోట శాస్త్రవేత్తలు అందరు కలిసి చర్చించుకుని భవిష్యత్ పరిశోధనలకు అంతర్జాతీయ సదస్సు దోహదపడుతుందన్నారు. మైక్రోసాఫ్ట్‌కు చెందిన రమేష్ పాతూరి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో విద్య వైద్య సదుపాయాలు, విద్యార్థులు మధ్యలోనే చదువు మానేయటం వంటి విషయాలపై ఇటీవలే మైక్రోసాఫ్ట్ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపిందన్నారు. ఇదే అంశంపై కేంద్ర మానవ వనరుల శాఖ కూడా దీనిపై దృష్టి పెట్టిందన్నారు. కంప్యూటర్ ద్వారా మారుమూల గ్రామాలకు అన్ని వసతులు అందేలా చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. కళాశాల అధ్యక్షులు సాగి ప్రసాదరాజు, ప్రిన్సిపాల్ డా జి పార్థసారధి వర్మ, ఐఇఇఇ అంతర్జాతీయ సదస్సు కన్వీనర్ ఎం శివరామభద్రిరాజు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ హెడ్ డా జివి పద్మరాజులు మాట్లాడుతూ సదస్సుకు ప్రపంచ దేశాల నుండి ప్రతినిధులు రావటం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. ప్రపంచ దేశాలలో ఎన్నో పరిశోధనలు జరిపి దాదాపు రెండు వేల దేశీయ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న ప్రముఖ మేధావి ఇండో అమెరికన్ సొసైటీ (ఐయుసిఇఇ) ప్రొఫెసర్ డా అండరిజ్ రుసిన్‌స్కిని ఆయన సతీమణిని అంతర్జాతీయ సదస్సు సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తమ కళాశాల అధ్యక్షులు సాగి ప్రసాదరాజు మాట్లాడుతూ ఇది తమకెంతో గౌరవమన్నారు.




సావనీర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

# నూతన పరిశోధనలతోనే దేశ ప్రగతి

**ఎస్‌ఆర్‌కేఆర్‌రోడ్డు (భీమవరం పట్టణం), న్యూస్‌టుడే:** సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నూతన పరిశోధనల వైపు దృష్టిసారిస్తేనే దేశ ప్రగతి సాధ్యమని కేంద్ర ప్రభుత్వ సైన్స్, టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ మురళీమోహన్ అన్నారు. భీమవరం ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంటర్నేషనల్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే అంతర్జాతీయ స్థాయి సదస్సును శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో అపారమైన వనరులున్నాయని, అందుకు అనుగుణంగా కేంద్రం నిధులు విడుదల చేస్తుందన్నారు. పరిశోధనలు చేసి వాటి ఫలితాలు సమాజానికి అందించాల్సిన బాధ్యత ఇంజినీర్లపై ఉందన్నారు. అమెరికాకు చెందిన ప్రొఫెసర్ అండరిడ్జ్ రుసిన్‌స్కీ మాట్లాడుతూ ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలపై ఇండో అమెరికా కలిసి పరిశోధనలు చేయాలన్నారు. ఈఈఈ కంప్యూటర్ చాప్టర్ ఇండియా ఛైర్మన్ డాక్టర్ దీపక్‌గాడ్జ్ మాట్లాడుతూ ప్రపంచంలోని సమస్యలపై శాస్త్రవేత్తలంతా ఒకేచోట చర్చించేందుకు ఇటువంటి సదస్సులు దోహదపడతాయన్నారు. మైక్రోసాఫ్ట్‌కు చెందిన రమేష్‌పాతూలి, కళాశాల అధ్యక్షుడు సాగి ప్రసాదరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ఐఈఈఈ సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎం.శివరామభద్రిరాజు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి జీవీ పద్మరాజు తదితరులు పాల్గొన్నారు. పలు దేశాల నుంచి హాజరైన సుమారు 2000 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.



సదస్సుకు హాజరైన ప్రతినిధులు

# విద్యా పరిశోధనలకు ప్రాధాన్యమివ్వాలి




బహుమతులు అందచేస్తున్న దృశ్యం

ఆంధ్రభూమి బ్యూరో

భీమవరం, ఫిబ్రవరి 28: పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఇంజనీరింగ్ సిలబస్‌లలో మార్పులు తీసుకువచ్చి అకడమిక్ పరిశోధనలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఇంటర్నేషనల్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ (ఐత్రిపుల్‌ఇ) 6వ అడ్వాన్స్ కంప్యూటింగ్ కాన్ఫరెన్స్ హాలులో పాల్గొన్న పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేశారు. రెండు రోజుల పాటు భీమవరంలో జరిగిన సదస్సు ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా రెండు రోజుల సదస్సుకు భారత్‌తో పాటు బంగ్లాదేశ్, ఏమెన్, ఈజిప్టు, ఆస్ట్రేలియా, కెనడా, అమెరికా నుంచి సీనియర్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు. ఐత్రిపుల్‌ఇ చాప్టర్ ఇండియా చైర్మన్ డాక్టర్.దీపక్‌గార్గ్ అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో పలువురు ప్రొఫెసర్లు పరిశోధనా ఫలితాలతో ఉత్పత్తులు కేవలం 5 శాతం మాత్రమే ఉంటున్నారు. మరిన్ని పరిశోధనలకు సంయుక్తంగా పలు దేశాలు, పలు రాష్ట్రాలు ఎన్ఐటీలు, ఐఐటీలు పరిశోధనలు జరగాల్సిన అవస్యకత ఎంతైన ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ ప్రిన్సిపల్ డాక్టర్.జి.పార్థసారధి వర్మ అంతర్జాతీయ సదస్సు కన్వీనర్ డాక్టర్.ఎం.శివరామకృష్ణ రాజు, సిఎస్‌సి హెడ్‌డాక్టర్.జివి.పద్మరాజులు మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సులు నిర్వహించే అవకాశం తమ కళాశాల కంప్యూటర్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటుకు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల తరుపున ఐత్రిపుల్ ఇ కంప్యూటింగ్ చాప్టర్ ఇండియా చైర్మన్ దీపక్‌గార్గ్‌ను కళాశాల ప్రిన్సిపల్ ఘనంగా సత్కరించారు.

### నెదర్లాండ్స్‌తో ఒప్పందం

నెదర్లాండ్స్ వేగనన్ యూనివర్సిటీతో భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల వెటిసెంటర్ సంయుక్తంగా పరిశోధనలు చేసేందుకు ఎంఒయును కుదుర్చుకుంది. ఆ దేశానికి చెందిన డాక్టర్.రిద్దిమా వెటిసెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెదర్లాండ్స్‌లోను, ఇల్లాలోనూ ఒకే విధమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. వెటిసెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్.పి.రామకృష్ణంరాజు, ప్రిన్సిపల్ పార్థసారధి వర్మ,హెడ్ జగపతిరాజు, డాక్టర్.ఎస్ఆర్‌కె.రెడ్డి, డాక్టర్.కె.రాధాకృష్ణకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.




అతిథుల చేతులమీదుగా ప్రత్యేక మెమెంటోలను అందజేస్తున్న చిత్రం

# పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఇంజనీరింగ్ పరిశోధనలు జరగాలి

**భీమవరం ఎడ్యూకేషన్:** పరిశ్రమ అవసరాలను అనుగుణంగా ఇంజనీరింగ్ సిలబస్‌లో మార్పు తీసుకొచ్చి అకడమిక్ పరిశోధనలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఇంటర్నేషనల్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ (ఐఈఈఈ) 6వ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేశారు. రెండు రోజులపాటు భీమవరంలో జరిగిన సదస్సు ఆదివారం ముగిసింది. ఈసందర్భంగా రెండు రోజుల సదస్సుకు ఇండియాతో పాటు బంగ్లాదేశ్, యెమెన్, ఈజిప్ట్, ఆస్ట్రేలియా, కెనడా, యూఎస్‌ఏ తదితర దేశాల నుంచి సీనియర్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు. ఐఈఈఈ కంప్యూటర్ చాప్టర్ ఇండియా చైర్మన్ డాక్టర్ దీపక్‌గార్గ్ అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో పలువురు ప్రొఫెసర్లు పరిశోధన ఫలితాలలో ఉత్పత్తులు కేవలం 5శాతం మాత్రమే ఉందన్నారు. మరిన్ని పరిశోధనలకు సంయుక్తంగా పలు దేశాలు, పలు రాష్ట్రాలు, ఎన్ఐటీలు, ఐఐటీలు కలిసి పరిశోధనలు సాగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పార్థసారథివర్మ, అంతర్జాతీయ సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎం. శివరామబద్రిరాజు, సీయస్ఈ హెడ్ డాక్టర్ జి.వి. పద్మరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సు నిర్వహించే అవకాశం తమ కళాశాల కంప్యూటర్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంటుకు రావటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కళాశాల తరుపున ఐఈఈఈ కంప్యూటర్ చాప్టర్ ఇండియా చైర్మన్ దీపక్‌గార్గ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ఘనంగా సత్కరించారు.

# పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వండి



ఐఈఈఈ కంప్యూటర్ చాప్టర్ ఆఫ్ ఇండియా చైర్మన్ డాక్టర్ దీపక్ గార్గేను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం : పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఇంజనీరింగ్ విద్య సిలబస్‌లో మార్పులు తీసుకువచ్చి అకాడమిక్ పరిశోధనలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులు పాటు నిర్వహించిన ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్(ఐఈఈఈ) 6వ అడ్వాన్స్ కంప్యూటింగ్ కాన్ఫరెన్స్ ముగింపు సభ ఆదివారం నిర్వహించారు. ఈ సదస్సులో భారతదేశంతో పాటు ఆస్ట్రేలియా, యూఎస్ఏ, కెనడా, బంగ్లాదేశ్, ఈజిప్టు, యెమెన్ దేశాలకు చెందిన పలువురు సీనియర్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు. సదస్సుకు అధ్యక్షతన వహించిన ఐఈఈఈ కంప్యూటర్ చాప్టర్ ఆఫ్ ఇండియా చైర్మన్ డాక్టర్ దీపక్ గార్గే మాట్లాడుతూ ప్రస్తుతం అనేక మంది శాస్త్రవేత్తల పరిశోధనలతో ఉత్పత్తులు కేవలం 5 శాతం మాత్రమే ఉన్నాయని, వీటిని మరింత ఎక్కుగా పెంచేందుకు సంయుక్త పరిశోధనలు చేయాలన్నారు. దీనికి పలు దేశాలు, రాష్ట్రాలలో ఎన్ఐటీ, ఐఐటీ పరిశోధనలు జరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పార్థసారధి వర్మ మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సు నిర్వహించే అవకాశం తమ కళాశాలకు రావడం ఆనందదాయకమన్నారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎం.శివ రామ బద్రిరాజు, సీఎస్ఈ హెడ్ డాక్టర్ పద్మరాజు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా దీపక్ గార్గేను ఘనంగా సత్కరించారు.

సాక్షి Mon, 29 February 2016
epaper.sakshi.com/c/8847001